# నమస్తే తెలంగాణ
# నల్లగొండ
8 | నల్లగొండ, ఆదివారం 1 జూన్ 2025 | NALGONDA


## యాదాద్రి అడిషనల్ కలెక్టర్‌గా భాస్కర్ రావు



యాదాద్రి భువనగిరి, మే 31 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా భాస్కర్ రావు నియమితులయ్యారు. ఈమేరకు సీఎస్ రామకృష్ణారావు జీవో 717 జారీ చేశారు. ఇటీవల వరకు యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి ఆలయ ఈవోగా పనిచేసిన ఆయన..పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. గతంలోనూ యాదాద్రి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన ఆయనకు జిల్లాపై మంచి పట్టుంది. జిల్లాలో ఇప్పటి దాకా మూడు నెలలుగా అడిషనల్ కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. అప్పటివరకు ఏసీఎల్‌బీగా పనిచేసిన గంగాధర్.. మార్చి 13 బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.




### • పంతంగి టోల్‌గేటు వద్ద ట్రాఫిక్ జామ్



చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్‌గేట్ వద్ద శనివారం భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. టోల్‌ప్లాజాలో సాంకేతిక కారణలతో భారీగా ట్రాఫిక్ నిలిచింది. దీనికితోడు శనివారం వీకెండ్, శుభకార్యాలు ఉండటంతో ఈ సమస్య నెలకొన్నదని చెబుతున్నారు. విజయవాడ వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు అర గంటకుపైగా వేచి చూడాల్సి వచ్చింది. ట్రాఫిక్ పెరగడంతో టోల్ సిబ్బంది వాహనాల నంబర్లు నోటు చేసుకొని వదిలారు. ఆయా నంబర్ల ఆధారంగా నగదును వసూలు చేయనున్నట్లు సమాచారం. – చౌటుప్పల్, మే 31

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు అనేది ప్రహసనంలా కొనసాగుతున్నది. నత్తే సిగ్గు పడేంతగా కొనుగోళ్ల వ్యవహారం నడుస్తున్నది. వాన కాలం సీజన్ ప్రారంభమైనా.. యాసంగిలో పండిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారు. సర్కారు అలక్ష్యం.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం వర్షంలో తడిసింది. ధాన్యమంతా తడిసింది. ధాన్యం మొలకెత్తి ఐకేపీ కేంద్రాలన్నీ నారుమళ్లను తలపిస్తున్నాయి. వందలాది మంది రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలో 286 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా ఇంకా 116 కేంద్రాల్లో ధాన్యం ఉంది.

# కల్లాల్లో ధాన్యం.. కండ్లల్లో దైన్యం

## ఆగుతూ.. సాగుతూ.. కొనుగోళ్లు

- ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం
- నారుమళ్లుగా ఐకేపీ సెంటర్లు
- మొలకెత్తిన ధాన్యాన్ని కొనని అధికారులు
- తెరిచి ఉన్న 116 కొనుగోలు కేంద్రాలు



సూర్యాపేట, మే 31 (నమస్తే తెలంగాణ) : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో కర్షకులు కష్టాలు పడుతున్నారు. రైతులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడం లేదు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేపట్టిన పథకాలను కూడా కొనసాగించడం లేదు. రైతు భరోసా ఎగ్గొట్టడం... రుణమాఫీ చేయకపోవడం... నిర్వహణ లోపంతో సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం నీళ్లు బంద్ కావడంతో పెద్దఎత్తున పంటలు ఎండిపోయిన విషయం తెలిసిందే. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక రకాలుగా నష్టపోతూ గత ఉమ్మడి రాష్ట్రంలోని కష్టాలు పునరావృతం అవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే యాసంగి సీజన్ కోతలు పూర్తయి రెండు నెలలు గడిచినా ప్రభుత్వ నిర్వాకమో... అధికారుల నిర్లక్ష్యమో కానీ ఇంకా 116 ప్రభుత్వ కొనుగోలు కేంద్రా ల్లో రైతుల పంట ఉంది. ప్రధానంగా తుంగతుర్తి నియోజక వర్గ పరిధిలోనే సెం టర్లు తెరిచే ఉన్నాయి.

### కొనుగోళ్ల ఆలస్యంతో మొలకలెతుత్తుంది

జిల్లాలో ధాన్యం కొ నుగోళ్లు ఆలస్యం కావడంతో కొద్ది రోజులుగా వర్షాలు కురిసి కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి మొలకలెత్తి నారుమళ్లుగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 4,73,739 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా మార్చి మొదటి వా రంలోనే పంట చేతికి వచ్చింది. కానీ కొనుగోలు కేంద్రాలను మాత్రం ఆలస్యంగా ప్రారంభించారు. రైతులు పం డించిన పంట దాదాపు 50శాతం తమ ధాన్యాన్ని ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయించుకున్న తరువాత దాదాపు నెల రోజుల ఆలస్యంగా అంటే ఏప్రిల్ 12న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. జిల్లాలో 286 కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేయగా జిల్లా వ్యాప్తంగా దాదా పు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారుల అం చనాలు ఉండగా ఇప్పటి వరకు సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం గమనార్హం. ఇప్పటికే ఇంకా 116 కొనుగోలు కేంద్రాలలో దాదాపు 15వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారుల అం చనాలు ఉన్నాయి. చాలాచోట్ల రైతులు ధాన్యాన్ని ప్రభు త్వ కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రెండునెలలు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో నానా ఇబ్బందులకు గురౌతున్నారు. ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ ధాన్యం రాసులకు కాపలా ఉంటున్నారు. గత్యంతరం కొనుగోలు కేంద్రాలకు తీసుకుపోయిన వేలాది మంది రైతులు తమ ధాన్యాన్ని ఎత్తుకొని ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయించుకున్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి కొనుగోలు చేయకపోవడంపై రైతులు ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని వేడుకుంటున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి జిల్లా సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా వర్షాల కారణంగా కాస్త ఆలస్యం అవుతుందని, మరో రెండుమూడు రోజుల్లో కొనుగోళ్లన్నీ పూర్తి చేసి సెంటర్లన్నింటినీ మూసి వేస్తామన్నారు.



## డిగ్రీ పరీక్షల్లో 40 మంది విద్యార్థుల డిబార్

రామగిరి, మే 31: ఎంజీ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో భాగంగా శనివారం జరిగిన 2వ సెమిస్టర్, 5వ సెమిస్టర్ పరీక్షలో 40మంది మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడుతుండగా స్క్వా డ్ బృందాలు డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఉపేంద ర్‌రెడ్డి వెల్లడించారు. 2వ సెమిస్టర్ పరీక్షకు 8,188 మంది హాజరుకావాల్సి ఉం డగా 7,145 మంది హాజరు కాగా, 946మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలో 27మంది డిబార య్యారు. రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో 2, శ్రీ హిందూలో 1, భువనగిరి జాగృతిలో 1, ఎస్ఎల్ఎన్ఎస్‌లో 1, నల్లగొండ కాకతీయలో 2, సిద్ధార్థలో 1, డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 1, మాల్‌లోని శ్రీవేంకటేశ్వరలో 6, మిర్యాలగూడ హసితలో 1, సూర్యాపేటలో రాకేశ్ బీఈడీ కళాశాలలో7, దేవరకొండలోని భవితలో నలుగురు డిబారయ్యారు. 5వ సెమిస్టర్ పరీక్షలకు 2,582 మంది హాజరుకావాల్సి ఉండగా 2,233మంది హాజరుకాగా 336 గైర్హాజరైన్నారు. ఈ పరీక్షలో 13 మంది డిబార్‌కాగా నల్లగొండ సిద్ధార్థలో 2, చౌటుప్పల్ మాతృశ్రీలో 1, హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిలో 1, సూర్యాపేటలోని సిద్ధార్థలో 1, స్పందనలో 1, రాకేశ్‌లో 1, భువనగిరి స్టాన్‌ఫర్‌లో 3, కోదాడలోని త్రివేణిలో 1, మిర్యాలగూడ హసితలో 1, విజేతలో 1 ఉన్నారు.

### • బోనమెత్తిన తేలకంటిగూడెం



నల్లగొండ జిల్లా కనగల్ మండలం తేలకంటిగూడెంలో కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాల సందర్భంగా శనివారం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఆలయంలో పెద్దఎత్తున బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ, మే 31




















